సాక్షి
పశ్చిమగోదావరి
గురువారం । 28 । మార్చి । 2024



'పది' పరీక్షలు ప్రశాంతం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. 8లో ▸



రూ. 4.60 లక్షలు సీజ్

ఏలూరు జిల్లాలో బుధవారం పలు చోట్ల నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రూ.4.60 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 8లో ▸

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ గురువారం (సాయంత్రం)	సహరి శుక్రవారం (ఉదయం)
భీమవరం	6.22	4.42
ఏలూరు	6.25	4.40

న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



కొల్లాబత్తుల సరస్వతీరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని 26వవార్డుకు చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ అఅధికారి కొల్లాబత్తుల సరస్వతీరావు ముదునూరి సమక్షంలో అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేశారు. పార్టీ కండువాకప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించిన ముదునూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి ఈ 5 ఏళ్లపాటు విశేష కృషి చేశారని అన్నారు. సరస్వతీరావురావు పార్టీలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఆయన తండ్రి ఈశ్వరుడు కాంగ్రెస్‌లో దీర్ఘకాలం పనిచేశారని, కౌన్సిలర్‌గా కూడా సేవలందించారని చెప్పారు. సరస్వతీరావు మాట్లాడుతూ ముదునూరి ప్రసాదరాజు నరసాపురం నియోజకవర్గాన్ని రికార్డు స్థాయిలో అభివృద్ధి చేశారన్నారు. కొల్లాబత్తుల నర్సింహరావు, నేతల కొండలరావు, జిల్లెళ్ల సురేష్ బాబు, రిషికుమార్ తదితరులు పార్టీలో చేరారు.

ఉగాది పురస్కార ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

భీమవరం (ప్రకాశంచౌక్): జాయింటు కలెక్టరు చాంబరులో బుధవారం క్రోధీ నామ సంవత్సర ఉగాది వేడుకలు, ఉగాది పురస్కారాల ఆహ్వాన పత్రికను సేవాసంస్థల సభ్యులతో కలిసి జేసీ సీవీ ప్రవీణ్ ఆదిత్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రెండు పూటలా తరగతులు నిర్వహిస్తే చర్యలు

భీమవరం: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో రెండుపూటల తరగతులు నిర్వహిస్తే ఆయా పాఠశాలల గుర్తింపును రద్దుచేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో ఒంటిపూట మాత్రమే తరగతులు నిర్వహించాలని, కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు రెండు పూటల తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

నేటి నుంచి నూజివీడులో బాస్కెట్‌బాల్ పోటీలు

నూజివీడు: కృష్ణాజిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ, నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడిగా 40ఏళ్ల పాటు పనిచేసిన దివంగత బొబ్బిలి కొండలరావు జ్ఞాపకార్థం డీఏఆర్ కళాశాల ఆవరణలో ఈ నెల 28 నుంచి 31 వరకు జాతీయస్థాయి పురుషుల బాస్కెట్‌బాల్ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించనున్నారు.

ఖరీఫ్‌లో కొత్త వంగడం

- స్వర్ణకు బదులు ఎంటీయూ 1318 సాగుకు ప్రోత్సాహం
- రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ
- రానున్న మూడేళ్లకు యాక్షన్‌ప్లాన్ రూపకల్పన
- స్థానిక వినియోగానికి ఎంటీయూ 1224, బీపీటీ 2846, ఎంటీయూ 1271, ఆర్ఎన్ఆర్ రకాలు



సాక్షి, భీమవరం: ఖరీఫ్‌లో అధిక దిగుబడి సాధించేలా, స్థానిక పరిస్థితులను తట్టుకునేలా కొత్త వంగడం సాగు చేసేలా వ్యవసాయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సాగుకాలం, స్థానిక పరిస్థితులు, విత్తనాల లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని రానున్న మూడేళ్లకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల బృందం చర్యలు చేపట్టింది. అధికశాతం విస్తీర్ణంలో కొత్త వంగడాల వైపు రైతులను చైతన్యవంతం చేసేలా కార్యాచరణ రూపొందించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంట తెగుళ్లు, వైపరీత్యాలను ఎదురొడ్డి నిలిచే ఆధునిక వంగడాలను అందుబాటులోకి తెస్తున్నా రైతులు కాలం చెల్లిన వాటినే సాగుచేయడం పరిపాటిగా మారింది. జిల్లాలో పశ్చిమ డెల్టా, మెట్ట ప్రాంతంలోని 2.14 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరుగుతుండగా 85 శాతం విస్తీర్ణంలో స్వర్ణ (ఎంటీయూ–7029) వెరైటీని సాగుచేస్తున్నారు. మిగిలిన మేర ఇతర వెరైటీలు సాగుచేస్తున్నారు. స్వర్ణ కాండం దృఢంగా లేకపోవడంతో వర్షాలు, గాలులకు పడిపోతుంది. తొలకరి చివర్లో వచ్చే తుఫాన్లను స్వర్ణ వెరైటీ తట్టుకోలేక రైతులు నష్టపోవాల్సి వస్తోంది.

కొత్త వంగడాలకు ప్రాధాన్యం : రానున్న సీజన్‌కు యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసే పనిలో వ్యవసాయశాఖ నిమగ్నమైంది. జేడీ జెడ్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మార్టేరులోని రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డాక్టర్ మల్లిఖార్జున్, ఏపీ సీడ్స్ డీఎం అనిత, వ్యవసాయాధికారిణి మాధురి, ఏడీఏలు, ఏఓలు బుధవారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రస్తుతం సాగు చేస్తున్న వంగడాలు, వాటికి ప్రత్యామ్నాయంగా అధిక దిగుబడులనిచ్చే ఆధునిక వంగడాలు, వాటి సాగుకాలం తదితర అంశాలపై చర్చించారు. స్థానిక పరిస్థితులకు అనువైన వంగడాలను ఎంపిక చేశారు. వాటి ప్రత్యేకతలపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా ఖరీఫ్‌లో వాటి సాగును ప్రోత్సహించనున్నారు. ఖరీఫ్‌లో విపత్తులను ఎదురొడ్డి నిలిచి అధిక దిగుబడినిచ్చేలా మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం రూపొందించిన ఎంటీయూ 1318 వెరైటీని ఖరీఫ్‌లో స్వర్ణకు ప్రత్యామ్నాయంగా సాగుచేసేలా రైతులను చైతన్యవంతం చేయాలని నిర్ణయించారు.

సన్నాల్లో అనువైన రకాల ఎంపిక : ప్రస్తుతం ఖరీఫ్‌లో స్వర్ణ, రబీలో శ్రీధృతి వెరైటీలు అధికశాతం విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. స్థానికంగా అధిక శాతం సన్నాల వెరైటీలకు ప్రాధాన్యమిస్తుండటంతో జిల్లాలో సాగవుతున్న స్వర్ణ, శ్రీధృతి వెరైటీలు పూర్తిగా ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్‌పైనే ఆధారపడాల్సి వస్తోంది. రైతులు లాభాలు ఆర్జించేందుకు స్థానికంగా వినియోగించే వెరైటీల సాగుపై సమావేశంలో చర్చించారు. సన్నాల రకాల్లోని ఆధునిక వంగడాలైన ఎంసీఎం 103, ఎంటీయూ 1224, బీపీటీ 2846, ఎంటీయూ 1271, ఆర్ఎన్ఆర్ 15048 వెరైటీలు స్థానిక పరిస్థితులకు అనువైనవిగా ఎంపిక చేశారు. వీటి సాగుకు కౌలు రైతులు ముందుకు వచ్చే పరిస్థితులు లేనందున అసలు రైతులను ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఆర్బీకేల పరిధిలో అసలు రైతులు, వారి సాగు విస్తీర్ణం గుర్తించి రానున్న సీజన్‌లో అధిక శాతం విస్తీర్ణంలో సాగుచేయించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఆయా వెరైటీల విత్తనాలు సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

సాగులో వైవిధ్యం తప్పనిసరి



ప్రస్తుత పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే ఎన్నో ఆధునిక వంగడాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కొత్తరకం వంగడాలు సాగు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. రైతులకు లాభసాటిగా ఉండేలా జిల్లా పరిస్థితులకు అనువైన వంగడాలు ఎంపిక చేశాం.

– డాక్టర్ టి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (వరి), మార్టేరు కేంద్రం

రకాల మార్పిడి తప్పనిసరి



సాగులో నాణ్యమైన మంచి దిగుబడులు సాధించేందుకు వెరైటీయల్ రీప్లేస్‌మెంట్ రేషియో (రకాల మార్పిడి నిష్పత్తి) చాలా అవసరం. రైతులను ప్రోత్సహించి రానున్న సీజన్లలో పాత వెరైటీలకు ప్రత్యామ్నాయంగా వచ్చిన కొత్త వెరైటీలు, స్థానికంగా వినియోగించే వంగడాల సాగుకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

– జెడ్ వెంకటేశ్వరరావు, జేడీ, వ్యవసాయశాఖ, పశ్చిమగోదావరి జిల్లా

ఎంటీయూ 1318 ప్రత్యేకతలు



ఎంటీయూ 1318 సాగుకాలం 150 రోజులు. కాండం దృఢంగా ఉండటం వల్ల వర్షాలకు పడిపోదు. గింజలు రాలడం తక్కువ. చేనుపై మొలకెత్తవు. స్వర్ణ రకం ఎకరాకు 30 నుంచి 35 బస్తాల దిగుబడినిస్తే ఈ రకం 35 నుంచి 40 బస్తాల దిగుబడినిస్తుంది. తెగుళ్ల బెడద తక్కువ.

ఎంసీఎం 103



ఈ సన్నరకం వెరైటీ సాగు కాలం 140 రోజులు. చౌడు భూముల్లో మంచి దిగుబడినిస్తాయి. పిలక శక్తి ఎక్కువగా ఉంటుంది. దోమ, ఎండాకు తెగులును తట్టుకుంటాయి. ఎకరాకు 35 నుంచి 40 బస్తాల దిగుబడి ఇస్తుంది.

ఎంటీయూ 1224

మధ్యస్థ సన్నగింజ రకం. సాగుకాలం 130 నుంచి 140 రోజులు, 40 నుంచి 50 బస్తాల



దిగుబడి. దోమపోటు, అగ్గితెగులును తట్టుకుంటుంది. ఎత్తు తక్కువగా పెరగడం వలన వర్షాలకు పడిపోకుండా నిలబడుతుంది.

ఎంటీయూ 1271



గింజలు తెలుపుగా మధ్యస్థ సన్నంగా ఉంటాయి. ఖరీఫ్‌లో సాగు కాలం 135 నుంచి 140 రోజులు. ఎకరానికి 50 నుంచి 60 బస్తాల దిగుబడినిస్తుంది. కాండం బలంగా, దృఢంగా ఉండటం వలన వర్షాలకు పడిపోకుండా ఉంటుంది.

బీపీటీ 2846



పంటకాలం 145 నుంచి 150 రోజులు. గింజలు సన్నగా ఉంటాయి. ఎకరాకు 40 నుంచి 45 బస్తాల దిగుబడి వస్తుంది. అగ్గితెగులు, దోమ పోటును తట్టుకుంటాయి. సన్న బియ్యం మంచి నాణ్యతను కలిగి ఉంటాయి.

అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు టౌన్: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించిన వైఎస్సార్‌సీపీకే ఓటు అడిగే అర్హత ఉందని పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం తణుకు మండలం కోనాల నుంచి వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కోనాల, ముద్దాపురం, తేతలి గ్రామాల్లోని పార్టీ నాయకుల, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నియోజకవర్గంలోని రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. 2014లో టీడీపీ నాయకులు రోడ్లను పట్టించుకోకపోవడం వలనే గోతులు పడిపోయాయన్నారు. ప్రస్తుతం తణుకు నియోజకవర్గంలోని రూ.150 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు



తేతలిలో ప్రచారసభలో మాట్లాడుతున్న కారుమూరి

చేపట్టామని, అవి త్వరలోనే పూర్తవుతాయని చెప్పారు. ప్రభుత్వం దళారులను తొలగించి ఆన్‌లైన్‌లో ప్రతి గింజను మద్దతు ధరకు కనుగోలు చేసినట్లు తెలిపారు. కోనాలలో గత టీడీపీ హయాంలో రూ. 1.80 కోట్లు ఖర్చు చేస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రూ. 30 కోట్లతో అభివృద్ధి చేసిందన్నారు. ముద్దాపురంలో గతంలో రూ. 1.80 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టగా.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ. 33.50 ఖర్చు చేసిందన్నారు. తేతలిలో గతంలో రూ. 5 కోట్లు కేటాయిస్తే.. తమ ప్రభుత్వంలో రూ. 66 కోట్ల 76 లక్షల ఖర్చుచేశామన్నారు. నియోజకవర్గంలో రూ.150 కోట్లతో ఇరగవరం, అత్తిలి, తణుకు మండలంలోని పలు రోడ్లను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసేందుకు ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, కోనాల సర్పంచ్ మల్లిపూడి చిన్నయ్య, జెడ్పీటీసీ ముళ్లపూడి అన్నపూర్ణదేవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మగంటి నాగ సత్యనారాయణ, కోనాల గ్రామ కమిటీ అధ్యక్షుడు బాబి, నాయకులు ముళ్లపూడి బాబూరావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

భీమవరం అభివృద్ధికి అవిరళ కృషి

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: భీమవరం నియోజకవర్గ ప్రజలకు సేవలందించడంలో కార్మికుడిలా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చిన అమిరంలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. 2004 నుండి 2009 వరకు, 2019 నుండి నేటి వరకు భీమవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు ల్యాండ్ మార్క్‌గా ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ సహకారంతో వేంద్ర వెళ్లేదారిలో 126 ఎకరాల భూమిని సేకరించి 60 ఎకరాలలో 9 కోట్ల నిధులతో భారీ మంచినీటి పథకాన్ని నిర్మించామన్నారు. తాడేరు రోడ్డులో 82 ఎకరాల భూమిని సేకరించామన్నారు. 700 వ్యక్తిగత గృహాలను నిర్మించామని చెప్పారు. యనమదురు డ్రెయిన్‌పై వంతెనలు నిర్మించామన్నారు. ఈ ఐదేళ్లలో భీమవరం నియోజకవర్గంలో 15 వేలమందికి పైగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని, మొదటి విడతగా వేలాది గృహాలను నిర్మించుకుంటున్నారని అన్నారు. టిడ్కోలో గృహాలను రెండు విడతలు లబ్ధిదారులకు అందించామన్నారు. భీమవరంలో ప్రతిరోజు సరఫరా అయ్యే కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని సుమారు మూడు కోట్ల లీటర్ల వరకు పెంచామన్నారు. పట్టణంలో 24 గంటల పాటు మంచినీరు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. అమృత పథకంలో మూడు రిజర్వాయర్లను నిర్మించగా, రెండింటిని ఇప్పటికే ప్రారంభించామననారు. ప్రజలంతా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా, భీమవరంలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రంధి శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పిటీసీ కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, లక్ష్మీపతి రాజు, పద్మరాజు, శివరాజు, అభిరుచి రఘు, చిల్లిముంతల శ్రీనివాస్, చాపాని శివగణేష్ తదితరులు పాల్గొన్నారు.



చిన అమిరంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

ప్రసూతి మరణాలకు అడ్డుకట్ట వేయాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభుత్వ ఆసుపత్రులలో నూరు శాతం ప్రసవాలకు వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రసూతి మరణాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రసూతి మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీలు లేదని, ముందస్తుగా వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తగిన వైద్యం అందించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం తరలించే సందర్భంలో అంబులెన్స్ రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని తన దృష్టి వచ్చిందని, వీటి నియంత్రణకు ఒక సమావేశం ఏర్పాటు చేసి కిలోమీటర్ల వారీగా రేటును నిర్ధారించాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ డి. సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటరు డా.యస్ కీర్తి కిరణ్, ఐసిడియస్ అధికారి బి. సుజాత రాణి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే వైఎస్సార్‌సీపీ అజెండా

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



బోడపాడులో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: రాష్ట్రాభివృద్ధే జగనన్న ఎజెండా అని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన పెంటపాడు మండలంలో బోడపాడు, ముదునూరు, రాచర్ల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ సరైన పరిపాలనకు జగనన్న భాష్యం చెప్పారన్నారు. అహర్నిశలు ప్రజల కోసమే శ్రమించారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తికి ఓట్లు అడిగే హక్కు ఉంటుందన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు పాటు పడాలన్నారు. యువనేత కొట్టు విశాల్, కై గాల శ్రీనివాస్, దేవరశెట్టి రాంబాబు, ముప్పిడి సంపత్‌కుమార్, గుండమోగుల సాంబయ్య, ములగాల రామసత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు దేవ వెంకటరమణ, మండల వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కట్టుబోయిన కృష్ణప్రసాద్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతరావు కృష్ణారావు, పసల చంటి, సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు పెన్నాడ సూరిబాబు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగుల కోసం..



వేడంగిపాలెంలో కొబ్బరికాయ ఒలుస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి



పెనుమంచిలిలో ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పోడూరు: రాష్ట్రంలో మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ వెలుగులు కొనసాగుతాయని, వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి అన్నారు. వేడంగిపాలెంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గోపి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో అక్కచెల్లెమ్మలు, అవ్వతాతలు, నిరుపేదల జీవితాల్లో ఎంతో మంచిమార్పు వచ్చిందన్నారు. ఇలాంటి ప్రభుత్వం మళ్లీ వస్తేనే పేదల మోముల్లో కలకాలం చిరునవ్వులు ఉంటాయన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పోటీ చేస్తున్న తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నరసాపురం ఎంపీగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, మండల కన్వీనర్ పితాని చిన్నా, సొసైటీ చైర్మన్ కలిదిండి గణపతిరాజు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే న్యాయం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా బుధవారం ఆచంట మండలం పెనుమంచిలిలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. పెనుమంచిలిలో ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు. కమ్యూనిటీ భవన నిర్మాణాలు, గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో గతంలో ఎన్నడూ లేని విధంగా పెనుమంచిలి అభివృద్ధి జరిగిందంటూ స్వాగతం పలికారు. బాబు హయాంలో సంక్షేమ లబ్ధి కావాలంటే జన్మభూమి కమిటీల చేతులు తడపాల్సి వచ్చేదని, నేడు ఎటువంటి అవినీతికి తావులేకుండా వలంటీర్లతో నేరుగా లబ్ధిదారుల ఎంపిక, సంక్షేమ లబ్ధి వారి ఖాతాల్లోనే జమ అవుతుందన్నారు. చంద్రబాబు మాటలకు మోసపోతే పారదర్శక పాలనకు దూరం అవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్‌గుర్తుకే వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, పెనుమంచిలి సర్పంచ్ గణేషుల శేషవేణి సుబ్బారావు, మండల కన్వీనర్లు జక్కంశెట్టి చంటి, పిల్లి నాగన్న, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, మాజీ ఎంపీపీ మట్టా ఆనంద్ కుమార్, డైరక్టర్లు బొక్కా అరుణ, పోతుమూడి రామచంద్రరావు, అందే నాగ బసవన్న, కొవ్వూరి వేణుమాధవ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి అనుమతి తప్పనిసరి

భీమవరం (ప్రకాశంచౌక్): రాజకీయ పార్టీలు, ప్రతినిధులు తప్పనిసరిగా సువిధ యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, పార్టీ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, లౌడ్‌స్పీకర్, ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, ఇతరత్రా విభిన్న అనుమతుల కోసం సువిధ యాప్, ఆన్‌లైన్ పోర్టల్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి సమావేశం, లౌడ్ స్పీకర్ కోసం, తాత్కాలిక పార్టీ కార్యాలయం తెరవడానికి, వాహనం, ఊరేగింపు కోసం, స్ట్రీట్ కార్నర్ మీటింగ్, లౌడ్ స్పీకర్ లేకుండా సమావేశాన్ని నిర్వహించడానికి, ఇంటింటి ప్రచారం, పూర్తి పార్లమెంటరీ లేక అసెంబ్లీ ప్రాంతానికి అభ్యర్థి కోసం వాహనం, కరపత్రాల పంపిణీ, బ్యానర్, జెండాల ప్రదర్శనకు, ర్యాలీ కోసం, పోస్టర్లు, హోర్డింగ్ ప్రదర్శించడానికి ఇలా తప్పనిసరిగా అనుమతి పొందాలి..

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతులు

పార్టీ, పార్టీ కార్యకర్తల కోసం ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక వాహనం కోసం, ఒకటి కంటే ఎక్కువ జిల్లాలను కవర్ చేసే అంతర్ జిల్లాల ర్యాలీ, ఊరేగింపు మొదలైన సందర్భాల్లో, అభ్యర్థి, రాజకీయ పార్టీ సంబంధిత జిల్లాల్లోని ప్రతి సింగిల్ విండో సిస్టం కౌంటర్‌లో దరఖాస్తు సమర్పించాలి. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు అన్ని విధాల ప్రచారం నిలిపివేయాలి. పౌరులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు ఎలాంటి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదు.

క్లుప్తంగా

సీఐ సతీష్‌కు డీజీపీ సిల్వర్ మెడల్


పాలకొల్లు రూరల్ సీఐ కుడుపూడి సతీష్

యలమంచిలి: పాలకొల్లు రూరల్ సీఐ కుడుపూడి సతీష్ డీజీపీ డెస్క్ సిల్వర్ మెడల్ అవార్డుకు ఎంపికయ్యారు. పోలీసులు విధి నిర్వహణలో ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలను గుర్తించి వారిని ప్రోత్సాహించేందుకు ప్రతి సంవత్సరం ఈ అవార్డును అందజేస్తారు. ఈ ఏడాది సీఐ సతీష్‌ను ఎంపిక చేస్తూ డీజీపీ కె.రాజేంద్రనాథ్‌రెడ్డి కార్యాలయం నుంచి బుధవారం ఆదేశాలు వెలువడ్డాయి. సతీష్ 2019లో నందిగామ సీఐగా పనిచేస్తున్న సమయంలో కూడా డీజీపీ బ్రాన్జ్ డెస్క్ అవార్డు రావడం విశేషం. తనకు అవార్డు ప్రకటించిన డీజీపీ కె.రాజేంద్రనాథ్‌రెడ్డికి, సిఫారసు చేసిన ఉన్నతాధికారులకు, సహకరించిన తోటి సిబ్బందికి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. పలువురు సీఐ సతీష్‌ను అభినందించారు.

కవి ప్రసాద్‌కు పురస్కారం


కవి ప్రసాద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

తణుకు: అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జానపద స్వరగానం, పల్లె జానపద పట్టాభిషేకం కార్యక్రమంలో తణుకుకు చెందిన ప్రముఖ కవి వీఎస్‌వీ ప్రసాద్‌కు పురస్కారం లభించింది. ఆయన రచించి గానం చేసిన దర్మాపురీ దానమ్మా అనే జానపద గేయానికి ప్రశంసలు లభించాయి. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి అరవ జయపాల, రాష్ట్ర ఉపాధ్యక్షులు సర్వోత్తమనాయుడు, తిరుపతి శాఖ కోశాధికారి ధనాశి ఉషారాణి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.


ఉండి: ఉండి పరీక్షా కేంద్రం నుంచి ఉత్సాహంగా బయటకు వస్తున్న విద్యార్థులు

పది పరీక్షలు ప్రశాంతం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 18వ తేదీన పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. పశ్చిమగోదావరి జిల్లాలో బుధవారం నిర్వహించిన సాంఘికశాస్త్రం పరీక్షకు 21,511 మంది హాజరు కావాల్సి ఉండగా 759 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 51 పరీక్షా కేంద్రాల్లో విద్యాశాఖ, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు.

ఏలూరు జిల్లాలో 96.69 శాతం హాజరు

ఏలూరు జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగియగా, 139 కేంద్రాల్లో ఆఖరిరోజు నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు మొత్తం 23,813 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 23,024 మంది హాజరయ్యారు. 789 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు 2,874 మందికి గాను 1,232 మంది హాజరు కాగా 1,642 మంది గైర్హాజరయ్యారు. ఈ మేరకు రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 96.69గా నమోదైంది. పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 52 పరీక్షా కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 7 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఒక పరీక్షా కేంద్రాన్ని చొప్పున మొత్తం 65 కేంద్రాలను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. ఈ పరీక్షల్లో ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం చెప్పారు. కాగా పాత ఎస్ఎస్‌సీకి సంబంధించి ఈ నెల 28, 30 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.

– భీమవరం/ఏలూరు (ఆర్ఆర్‌పేట)


భీమవరం: భీమవరంలో పరీక్ష రాసి ఇళ్లకు వెళుతున్న విద్యార్థులు


భీమడోలు : విజయ సూచిక చూపుతున్న పోలసానిపల్లి గురుకుల విద్యార్థినులు

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించండి

భీమవరం సమీక్షలో ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్

భీమవరం: సార్వత్రిక ఎన్నికల విధులను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా భీమవరం పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ వేజెండ్ల అజిత ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా ట్రోలింగ్స్, తప్పుడు ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాకు కళ్లెం వేసేలా చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని అశోక్‌కుమార్ ఆదేశించారు. ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, శాంతియుతంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి ఎన్నికల కమిషన్ నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గత ఎన్నికల సమయంలో క్రిమినల్ కేసులు నమోదైనవారిని ముందుగా బైండోవర్ చేసి వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ముందుగానే సమస్యాత్మకమైన, అతి సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులను నియమించి, సాయుధ దళాలతో ఫుట్ పెట్రోలింగ్ ద్వారా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో బూత్ స్థాయిలో జరిగిన గొడవలు, అవకతవకలు, అక్రమాలు, నేర కార్యకలాపాలు వంటిఅంశాల ఆధారంగా పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో తగిన భద్రతపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ అజిత మాట్లాడుతూ రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, జిల్లా అదనపు ఎస్పీ (ఎస్ఈబీ) ఏటీవీ రవికుమార్, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం డీఎస్పీలు వి.నారాయణస్వామిరెడ్డి, డీఎస్ఆర్‌వీఎస్ఎన్ మూర్తి, జి.శ్రీనివాసరావు, జిల్లా ఏఆర్ డీఎస్పీ ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


భీమవరం సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ అశోక్‌కుమార్, చిత్రంలో ఎస్పీ అజిత

భూ ఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు

సాక్షి స్పందన

ఆగిరిపల్లి: మండలంలో ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మృత్యుంజయరావు హెచ్చరించారు. 'కోడ్ వేళ భూపందేరాలు?' శీర్షికన మంగళవారం 'సాక్షి' లో ప్రచురితమైన కథనంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించగా, వారి ఆదేశాల మేరకు తహసిల్దార్ మృత్యుంజయరావు తన సిబ్బందితో కలిసి సింగన్నగూడెం సాయిబాబా గుడి ఎదురుగా ఆక్రమణలో ఉన్న రోడ్డు పోరంబోకు భూమిలో వేసిన ప్లానులు, గుడిసెలను అధికారులు ధ్వంసం చేసి, ఆ స్థలం చుట్టూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మృత్యుంజయరావు మాట్లాడుతూ ఎవరైనా ఈ భూమిని ఆక్రమించాలని చూస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవోపీఆర్డీ శేఖర్, ఆర్ఐ నవీన్‌కుమార్, వీఆర్వో రజిని, పంచాయతీ కార్యదర్శి పుల్లారావు పాల్గొన్నారు.


ప్రభుత్వ భూమి వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

5 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

తణుకు: వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న ఐదు టన్నుల రేషన్ బియ్యాన్ని తణుకు పట్టణ పోలీసులు బుధవారం పట్టివేశారు. స్థానిక ఎన్టీఆర్ పార్కు వెనుక రేషన్ షాపు నుంచి అక్రమ మార్గంలో వ్యాన్‌లో రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేసి బియ్యంలోడుతో ఉన్న వ్యాన్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బియ్యాన్ని తణుకు నుంచి కాకినాడ పోర్టుకు తరలిస్తున్నారని, స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ.10 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం, వాహనాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తణుకు పట్టణ సీఐ నాగరాజు చెప్పారు

సీబీఐ కోర్టు ఎస్పీపీగా గంధం శోభన


గంధం శోభన లక్ష్మి

పాలకొల్లు సెంట్రల్: విజయవాడ సీబీఐ కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పాలకొల్లు పట్టణానికి చెందిన గంధం శోభన లక్ష్మి నియమితులయ్యారు. శోభన లక్ష్మి గతంలో హైదరాబాద్ సీబీఐ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, పాలకొల్లులో ఏపీపీగా, ఫ్రీలీగల్ ఎయిడ్ కౌన్సిల్, ఫుడ్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా విధులు నిర్వహించారు. శోభన లక్ష్మికి బుధవారం పట్టణంలో పలువురు న్యాయవాదులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

భార్య హత్య కేసులో భర్తకు యావజ్జీవం

ఏలూరు (టూటౌన్): అనుమానంతో భార్యను నరికి చంపిన భర్తకు ఏలూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి చింతలపూడి పురుషోత్తం కుమార్ యావజ్జీవిత కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు, పీపీ కోనే సీతారామారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెదవేగి మండలం కవ్వగుంటకు చెందిన తాళ్లూరి వెంకటేశ్వరరావు భార్య రోజాపై అనుమానంతో 2016 ఏప్రిల్ 9న ఆమె తన తల్లిదండ్రుల ఇంట్లో రాత్రి 11 గంటల సమయంలో నిద్రిస్తుండగా కొబ్బరి బొండాల కొట్టే కత్తితో మెడపై నరకగా రోజా అక్కడికక్కడే మృతి చెందింది. అప్పటి పెదవేగి ఎస్సై వి.రామకోటేశ్వరరావు కేసు నమోదు చేశారు. అనంతరం కేసును దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేయగా, అప్పటి సీఐ అడపా నాగమురళీ కోర్టులో చార్జీషీటు ఫైల్ చేశారు. ఈ కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇన్‌స్పెక్టర్ కొండవీటి శ్రీనివాస కుమార్, ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, హెచ్‌సీ ఎం.వాసు, జిల్లా కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై సిసిలిలను ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అభినందించారు.

వాహన తనిఖీల్లో రూ.4.60 లక్షల నగదు సీజ్

నిడమర్రు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో బుధవారం పలు చోట్ల నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రూ.4.60 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఉంగుటూరు మండలం బువ్వనపల్లి చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ1.75 లక్షలు నగదు సీజ్ చేసినట్లు నిడమర్రు ఎస్సై ఆర్.శ్రీను చెప్పారు. ఎఫ్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జ్, జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో బువ్వనపల్లి సత్యనారాయణపురంలో జరిగిన వాహనాల తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేకుండా కారులో రూ.1.75 లక్షల నగదును తీసుకువెళుతున్న వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి ఏలూరు ఖజానా కార్యాలయం పంపించినట్లు తనఖీ బృందం సభ్యులు ఎం.మనోహర్, దుర్గారావు, రవికుమార్, మోహన్‌రావు చెప్పారు.

గణపవరంలో రూ.60 వేలు సీజ్

గణపవరం: సరిపల్లె శివారున సీపీఎఫ్ ఫ్యాక్టరీ వద్ద ప్రత్యేక తనిఖీ బృందం తనిఖీల్లో భీమవరం నుంచి గణపవరం వైపు కారులో వెళుతున్న అన్నెంనీడి శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి రూ.60 వేల నగదు ఉన్నట్లు గుర్తించి, ఆ మొత్తానికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆసొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఎస్‌టి అధికారిణి టీఎల్ సరస్వతి తెలిపారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: ఉంగుటూరు చెక్‌పోస్టు వద్ద బుధవారం నిర్వహించిన తనిఖీల్లో వేర్వేరు వ్యక్తుల నుంచి రూ.81,200, మరొకరి నుంచి రూ.69,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీజ్ చేసినట్లు ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ ఖాజావలీ చెప్పారు. ఎటువంటి ఆధారం లేకుండా నగదును తీసుకువెళితే తప్పక ఆధారాలను తనిఖీ అధికారులకు చూపించాలని ఖాజావలి తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం రూ.50వేలకు మించి నగదును తరలించడానికి అనుమతి లేదన్నారు. ఎవరు నగదు తీసుకువెళ్లినా ఆధారం లేకపోతే పట్టుకుంటామని ఆర్డీఓ వివరించారు.

కామవరపుకోటలో..

కామవరపుకోట: కామవరపుకోట చెక్‌పోస్ట్ వద్ద ఎన్నికల అధికారి మొహిద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం పలు వాహనాలను సీఐఎస్ఎఫ్ జవాన్లతో కలిసి ఎస్సై జయబాబు బుధవారం తనిఖీ చేశారు. కామవరపుకోట నుంచి భీమడోలుకు వెళుతున్న కారును తనిఖీ చేయగా, ఆ కారులో ఒక వ్యక్తి నుంచి రూ.75 వేలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ నగదును తహసీల్దార్ జీవీఆర్ రమేష్ సారథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సత్యవేణికి అప్పగించామన్నారు. ఏలూరు ఎన్నికల విభాగపు ట్రెజరీ అధికారికి నగదు అప్పగిస్తామని, నగదుకు సంబంధించి ఆధారాలు చూపిస్తే నగదును తిరిగిస్తామన్నారు. తనిఖీల్లో ఏఎస్ఐ స్వామి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సీఐఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.


బువ్వనపల్లి వద్ద తనిఖీల్లో పట్టుబడిన నగదును సీజ్ చేస్తున్న అధికారులు


సరిపల్లెలో వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు


నగదు స్వాధీనం చేసుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి సత్యవేణి

వైఎస్సార్ సీపీలోకి జనసేన కార్యకర్తలు


వైఎస్సార్ సీపీలోకి ఏడుకొండలును ఆహ్వానిస్తున్న విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం పట్టణానికి చెందిన జనసేన కార్యకర్తలు నిత్యం వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. దీనిలో భాగంగా పట్టణంలో జనసేన కీలక నాయకుడు అడపా ఏడుకొండలు బుధవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమత రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో భీమవరం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని వెల్లడించారు. శాశ్వత ప్రాతిపదికన భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. జనసేన, తెలుగుదేశం, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధి బాలాజీ, చిన్నమిల్లి వెంకటరాయుడు, బండి శక్తీశ్వర సాంబమూర్తి, చెలంకూరి వీరవెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపు శ్రీ షిర్డీసాయిలో టెన్త్ విద్యార్థులకు సదస్సు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని శ్రీ షిర్డీసాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం టెన్త్ విద్యార్థులకు అవగాహన సదస్సు, మెగా స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలకు దివాన్‌చెరువులోని బీజాపురి క్యాంపస్‌లో సదస్సు నిర్వహిస్తామన్నారు. ఇంటర్మీడియెట్‌తో పాటు జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ నీట్, ఎయిమ్స్, ఐసీ, మాట్, క్లాట్, సివిల్స్ వంటి ఇంటిగ్రేటెడ్ కోర్సులపై నిపుణులు అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. అనంతరం పరీక్ష నిర్వహించి అర్హులైన వారందరికీ ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 95812 61119 నంబర్‌లో సంప్రదించాలని చైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ తెలిపారు.

క్లుప్తంగా

భవిత కేంద్రానికి మెడికల్ కిట్ అందజేత



భవిత కేంద్రానికి ఎమర్జన్సీ మెడికల్ కిట్ అందజేస్తున్న దాతలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో పేరిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం భవిత కేంద్రంలో దాతలు సహాయ సహకారాలతో దివ్యాంగులకు కోసం ఎమర్జన్సీ మెడికల్ కిట్, టాయిలెట్ చైర్ కేస్‌ను అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు అల్లూరి శ్రీకృష్ణ మహేష్, కొప్పేళ్ల సాయి సత్యనారాయణ రాజు, జామి సత్యనారాయణ, యర్రా ఆంజనేయ స్వామి, కుందుం వెంకటేశ్వరరావు, కాకర్ల శ్రీనివాస్, భవిత ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య, కుమారి తదితరులు హాజరైయారు. మరో కార్యక్రమంలో దాతలు సువర్ణరాజుచే అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నకుమారి, హెచ్‌ఎం బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దూలం విజయకుమార్

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణ న్యాయవాదుల బార్ అసోసియేషన్ 2024–25 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా దూలం వెంకట విజయ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి కంకట శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మల్లిడి గీతారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఈ.ఫరోద్ బాబు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా నయనాల నారాయణ స్వామి, లైబ్రేరియన్ సెక్రటరీగా మద్దా శ్రీనుబాబు, ఈసీ సభ్యులుగా ఏడుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ రోజున ఒక్కొక్క దరఖాస్తులు మిగిలడంతో ఎన్నిక లేకుండా ఏకగ్రీవమైంది. కోశాధికారి పదవికి పోటీ జరుగనున్నది. నూతన కార్యవర్గం సభ్యులను న్యాయవాదులు అభినందించారు. ఎన్నికల అధికారులు పీతల సుధాకర్‌రావు, పుట్టా వేణుగోపాల చౌదరి, మరపట్ల అజయ్, గుత్తికొండ శ్రీనివాసరావులు ఎన్నికల వివరాలను వెల్లడించారు.

కార్పెంటర్స్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు

తణుకు అర్బన్: పట్టణంలో కార్పెంటర్ డే సందర్భంగా తణుకు పట్టణ కార్పెంటర్స్ పనివారల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పాతవూరు డంపింగ్ యార్డ్ ప్రాంతంలోఉన్న 100 మంది పేదలకు ఆహారం ప్యాకెట్లు, ఇరగవరం రోడ్డులోని 3వ నంబరు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్స్ ప్యాకెట్స్ అందచేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటాపు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కార్పెంటర్స్ డే సందర్భంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్పెంటర్స్ వత్తిలో సంఘ సభ్యులంతా ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం ఉపాధితోనే జీవిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి గోడి నాగబాబు, సంఘ కార్యదర్శి కొప్పోజు కొండబాబు, కోశాధికారి చిక్కాల సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు జి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎస్.ఎస్.శర్మ

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పునుకుమాటి శేషులత అధ్యక్షతన బుధవారం జరిగింది. సార్వత్రిక ఎన్నికల నిబంధనల నేపథ్యంలో ఏ విధమైన అజెండా, ఇతర అంశాలు, గ్రామాల సమస్యలు వంటివి చర్చించకుండానే సమావేశం ముగిసినట్లు ఎంపీడీఓ ఎస్.ఎస్.శర్మ ప్రకటించారు. సమావేశం కోరం పూర్తయ్యేందుకు ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచ్‌లు వచ్చేంత వరకు సుమారు రెండు గంటల పాటు వేచి ఉన్నారు. చర్చలు జరగలేదు. శర్మ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, తహసీల్దార్ పి.రమణ, వ్యవసాయ శాఖ ఏడీఏపీ మురళీకృష్ణ, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు అత్తిలిలో ఎన్నికల శంఖారావం

అత్తిలి: ఎన్నికల శంఖారావంలో భాగంగా అత్తిలి మండలంలో గురువారం నిర్వహించే వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాల్లో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొంటారని వైఎస్సార్ సీపీ అత్తిలి మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు. ఉదయం 9 గంటలకు అత్తి లి మండలం ఆరవల్లిలో కార్యక్రమం మొదలవుతుందని అనంతరం దంతుపల్లి, ఉనికిలి, లక్ష్మీనారాయణపురం, బల్లిపాడు, తిరుపతిపురం, ఉరదాళ్లపాలెం గ్రామాల్లో మంత్రి కారు మూరి పర్యటించి వైఎస్సార్ సీపీ శ్రేణులతో సమావేశాల్లో పాల్గొంటారని వివరించారు.

జగనన్న సంక్షేమమే శ్రీరామరక్షగా..



తణుకులో కాపు నేస్తం చెక్కు ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి, పార్టీ శ్రేణులు (ఫైల్)



తణుకులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి (ఫైల్)

- ఇచ్చిన మాట ప్రకారం అందచేసిన సంక్షేమం
- విరాజిల్లుతున్న సంక్షేమ ఫలాలు

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నాయి. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా నవరత్నాలను ప్రకటించి ప్రజాశీస్సులతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ ఫలాలను ఇంటి గడపలోకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయి. సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్ల కృషితో అర్హులైన ప్రజలందరికీ ఆయా పథకాలు అందుతున్న తీరును ప్రజలు వేనోళ్ల పొగుడుతున్నారు. దీంతో జగన్ మాటిచ్చారంటే తీరుస్తాడంతే అనే రీతిలో జగన్‌పై ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. తణుకు నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమం అందించాలంటూ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా సీఎం జగన్ స్ఫూర్తితో ఏ ఒక్క అర్హుడు కూడా అనర్హుడు కాకూడదని ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేస్తూనే ఉన్నారు.

విరాజిల్లుతున్న పథకాలు...

ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద, దిగువ మధ్యతరగతి ఇళ్లలో విరాజిల్లుతున్నాయి. తణుకు నియోజకవర్గంలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు సంబంధించి సంక్షేమం, అభివృద్ధికి ఈ 58 నెలల కాలంలో రూ. 3300 కోట్లుపైగా ప్రభుత్వం ఖర్చు చేసింది. ఏ పథకం ఎప్పుడు వస్తుందో ముందుగానే తెలియచేసి ఆ తేదీన బటన్ నొక్కి ప్రారంభిస్తున్న తీరును ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. ముఖ్యంగా పేదింటి పిల్లలను విద్య ద్వారా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ప్రతి చిన్నారిని బడి బాట పట్టించేందుకు అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యాకానుక వంటి పథకాలు ప్రభుత్వం తీసుకువచ్చింది. అంతేకాకుండా నాడు నేడు నిధులతో తణుకు నియోజకవర్గంలోని పాఠశాలల రూపురేఖలే మార్చేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం కూడా పెరిగింది. జగనన్న కాలనీలు పేరుతో ఇండ్ల నిర్మాణాలు, విద్యాదీవెన, వసతి దీవెన, కాపు నేస్తం, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వాహన మిత్ర వంటి పథకాలతో మహిళలను సైతం ఆర్థికంగా బలోపేతం చేశారు. దీంతో రాష్ట్ర జీడీపీ పెరగడంతో పేదరిక శాతం గణనీయంగా తగ్గుముఖం పట్టింది.

సంక్షేమానికి చిరునామా జగన్



ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిందే. పేద, దిగువ మధ్యతరగతి ప్రజానీకాన్ని సంక్షేమం ద్వారా ఆదుకోవచ్చని, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే జమచేయవచ్చనేది సృష్టించింది జననేత జగనన్నే.

– వీరమల్లు ఫణీంద్రకుమార్, వైఎస్సార్ సీపీ తణుకు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు

సంక్షేమం చరిత్రాత్మకం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రాత్మకంగా నిలుస్తాయి. కులం, మతం, వర్గం, పార్టీ బేధాల్లేకుండా సంక్షేమ ఫలాలు అందించిన ఒకే ఒక్క నేత సీఎం జగన్. ఇచ్చిన మాట నిలబెట్టుకుని పేదలకు అండగా జగనన్న మాత్రమే నిలబడతాడనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది.

– చేసెట్టి లలిలా శంకర్, వైఎస్సార్‌సీపీ తణుకు పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు

సంక్షేమం, అభివృద్ధి అమలు చేసిన సీఎం జగన్



సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా అమలుచేసిన ఒకే ఒక్క నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. గతంలో మా వాళ్లకి మాత్రమే మంచి చేయాలనే నాయకులు ఉండగా, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పుడే అందరికీ సంక్షేమం అందాలనే స్పష్టమైన ఆదేశాలతో సంక్షేమం అందరికీ చేరువైంది.

– కారుమంచి యోహాన్, వైఎస్సార్‌సీపీ తణుకు పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షుడు

సమాజాన్ని చైతన్య పరిచేవి కళలు

తణుకు టౌన్: కళలే మానవ చైతన్యానికి దీపికలని తణుకు సాహిత్య సామ్రాజ్యం అధ్యక్షుడు తాడినాడ భాస్కరరావు చెప్పారు. ప్రపంచ రంగస్థలం దినోత్సవం సందర్భంగా బుధవారం తణుకులోని నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అంశాలను కళల ద్వారానే ప్రజలకు తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా రంగస్థల నటులు బొడ్డేపల్లి అప్పారావు, సిద్ధాబత్తుల పరబ్రహ్మంలను సత్కరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు భక్త ప్రహ్లాద నాటకంలో సన్నివేశాలను ప్రదర్శించారు. విద్యార్థులకు రంగస్థల అంశంపై పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మద్దాల త్రిమూర్తులు, ఎం మోహన్‌రావు, బీ పద్మశ్రీ, మద్దుకూరి యామిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



పూజలందుకొంటున్న సీతారాముల విగ్రహాలు

పెంటపాడు: మండలంలోని దర్శిపర్రు గ్రామంలో సీతారామాంజనేయ దేవస్థానం జీర్ణోద్ధరణ పునః ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహాలకు జలాదివాసం, హోమాలు, చతుర్వేద పారాయణం, కలశస్థాపన, ప్రత్యేకించి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు.

మళ్లీ అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తాం

- సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం
- పారదర్శకంగా పథకాలు అమలు చేశాం
- ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



సమవేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే నాకు మరోసారి అవకాశం ఇస్తే, ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన పెంటపాడు మండలంలోని బోడపాడు, ముదునూరు, రాచర్ల గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన పార్టీశ్రేణులు, ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ అయిదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామని, ప్రతి కుటుంబానికి మేలు చేసి చూపించామన్నారు. 2019ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99శాతం సీఎం జగన్ అమలు చేశారన్నారు. పేదలకు మేలు జరిగితే చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నాయకులు సహించలేకపోతున్నారని మంత్రి మండిపడ్డారు. పలు గ్రామాల్లో నాయకులు వ్యక్తిగత బేషజాలను పక్కన పెట్టి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలో ఉంటే నాయకులకు కార్యకర్తలకు ఎంతో గుర్తింపు ఉంటుందన్నారు. కాగా 175 స్థానాలు గెలవడంతో పాటు, గూడెంలో పోటీచేసే తనకు కూడా భారీ మెజార్టీ తీసుకొచ్చేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఎన్నిపార్టీలు ఏకమై వచ్చినా వైఎస్ర్సా సీపీ గెలుపు ఖాయమన్నారు. పేదల కోసం ఆలోచన చేసే వ్యక్తి సీఎం జగన్ అని, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలే అందుకు నిదర్శనమని అన్నారు. డ్వాక్రా మహిళలకు , రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు హామీలు నెరవేర్చాడా.. అని ప్రశ్నించారు. ప్యాకేజీ మాట్లాడుకొని పోలవరాన్ని తుంగలో తొక్కారన్నారు. పేదవాడు బాగుపడితే చూడలేని కుటిల బుద్ధి చంద్రబాబుకు ఉందన్నారు. గూడెంలో రౌడీ మూకలు తయారవుతున్నాయన్నారు. కూటమి గెలిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కై గాల, వైస్ చైర్మన్ చినబాబు, ములగాల బాబ్జి, రెడ్డి సూరిబాబు, మైలవరపు పెదబాబు, గుండుమోగుల సాంబయ్య, పుల్లయ్య, మునీంద్ర, తోట నిరీక్షణరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు పెన్నాడ సూరిబాబు, వాకా దుర్గా భవాని, ధాన్యలక్ష్మి, గేదల శివ, విజ్జరోతు పెద్దిరాజు, పాలా గణపతి, దేవరశెట్టి రాంబాబు, మర్రే కృష్ణమూర్తి, చల్లా కుమారస్వామి, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణారావు, కట్టుబోయిన కృష్ణప్రసాద్, ములగాల సత్యనారాయణ, వింజమూరి శ్రీను, కొణతాల వెంకట్రావు, యూత్ అధ్యక్షుడు కొవ్వూరి భాస్కరరెడ్డి, మృదంగ విద్యాంసులు సరస్వతుల హనుమంతరావు, రామనరసింహం(సరసి), బూరాడ శ్రీను, కుంచే సుబ్రహ్మణ్యం, పసల చంటి, అబ్బులు, బొద్దాని శ్రీనివాస్, చెన్నా జానార్ధన్, కట్రెడ్డి రామకృష్ణ, కొట్టు విశాల్, డోకల కమలాకర్, చింతన నారాయణరావు, మిరియాల శేషు, భాస్కరరావు, కె. పెంటపాడు పొట్ల ఏడుకొండలు, రాజు, డోకల రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు టౌన్: తణుకు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ప్రజలను భయపెట్టి పరిపాలన సాగిస్తే, వైఎస్సార్ సీపీ ప్రజల సంక్షేమం కోసం పని చేసిందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. బుధవారం రాత్రి తణుకు మండలం వేల్పూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ వేల్పూరు గ్రామంలో టీడీపీ నాయకులు వాళ్ల కుటుంబ స్వార్థం కోసమే పనిచేశారన్నారు. గ్రామంలో పేదల ఆరోగ్యం కోసం 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే కోర్టులకెళ్లి ఆపేశారని చెప్పారు. గ్రామంలోని బీసీ కులాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు ఇస్తే వాటిని పంచాయతీ ద్వారా కోర్టుకెళ్లి ఆపేశారని, ప్రజల తిరుగుబాటు కారణంగా కోర్టులో కేసులు వెనక్కి తీసుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని తెలిపారు. పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందజేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెండ్రా వీరన్న మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థను తీసేస్తారని, దీనితో వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడతారని చెప్పారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ సభ్యులు చంద్రు శ్యామల, విజయ దుర్గ, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, పార్టీ నాయకులు, రెడ్డి సత్తీరావు,తాడిపర్తి రాజశేఖర్, బర్రే శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు విభిన్న ఆలోచనలు చేయాలి



ఏపి నిట్‌లో మాట్లాడుతున్న ఇంజనీర్ రితికుమారి

తాడేపల్లిగూడెం: విద్యార్థులు విభిన్న ఆలోచనలు చేయాలని వాల్‌మార్టు గ్లోబల్ టెక్నాలజీస్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంటు ఇంజనీర్ రితికుమారి పిలుపునిచ్చారు. ఏపి నిట్‌లో గీక్‌స్పీక్ ఎక్స్‌ప్లోరింగ్ ద ఎస్డీఈ ట్రెండ్స్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. నూతన అధ్యాయాలు సృష్టించాలంటే విద్యార్థుల ఆలోచనలు కొత్త తరహాగా ఉండాలన్నారు. విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయడం వల్ల సాంకేతిక నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎప్పటికప్పుడు కొత్తకొత్త సాంకేతికతలు ఆవిష్కృతమవుతాయన్నారు. వీటిని ఆకళింపు చేసుకున్న విద్యార్థులే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. కంపెనీల్లో ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్స్, సాఫ్ట్‌వేర్ , యాప్‌లను ఎలా అభివృద్ధి చేయాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ జీబీ.వీరేష్‌కుమార్, సీఎస్‌ఈ విభాగాధిపతి హిమబిందు, డాక్టర్ కార్తికేయశేషాద్రి, వి.సందీప్, ప్రభావతి, సీఎస్‌ఈ అసోసియేషన్ కార్యదర్శి ఈశ్వర్ అభిలేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

తాడేపల్లిగూడెం: వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీలను కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించింది. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలకు సంబంధించిన కమిటీని ప్రకటించారు.

గూడెం మండల కమిటీ

బీసీ సెల్ కమిటీ విభాగం: గూడెం మండల బీసీసెల్ కమిటీ అధ్యక్షునిగా కట్టా రంగబాబును ఎంపిక చేశారు. ఉపాధ్యక్షుడిగా భీమవరపు వెంకట్రావు, కట్టుబోయిన గంగరాజు, కార్యదర్శులుగా కావలిపురపు వేణుగోపాలకృష్ణ, డి.నాగరాజు, కోరశిఖ శ్రీను, పెనుమాళ్ల శ్రీను, వై.శ్రీనివాసులను ఎంపిక చేశారు. సంయుక్త కార్యదర్శులుగా చిటికెన మీరా, కాసాని వీరరాఘవులు, మేకా గోపాలం, చిట్టిమోను శ్రీనివాసరావు, సూరిబోయిన నాగేశ్వరరావు, ఆరేపల్లి సుబ్బారావు, కట్టా ఏసు, నెరుసు ధనబాబు, కాసాని సుబ్రహ్మణ్యం, నీలపాల రమణ, వీర్లపాటి వెంకటేశ్వరరావు, ఐనాల గంగరాజు, గౌరి బాలాజీ,వేముల వెంకట్రావు, కురెళ్ల సత్యనారాయణలు ఎంపికయ్యారు.

ఎస్సీ సెల్ కమిటీ :మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మార్లపూడి సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా మరపట్ల గోతియ్య, రాపాక గోపీకృష్ణలు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా కనికిపాటి శ్యామ్‌కుమార్, బండి బాబ్జీ, పెనుమాల బాబ్జీ, కూనపాముల వెంకట్రావు, సాదే ప్రసాద్‌లు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా గందిపాముల రామకృష్ణ,పెదముర్తి ఆనంద్, కండెల్లి మురళీచంద్, శీలి మోహన్ , కంకిపాటి ప్రశాంత్, కూనపాముల సుబ్బారావు, గెడ్డం లక్ష్మణరావు , గంజి లక్ష్మణరావు,దూలపల్లి జయరాజు, నేతాల పండు మర్రి వెంకటరావు, గెడ్డం శ్రీను, కళ్లెం రాంబాబులను నియమించారు.

మహిళా విభాగం : మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా నూనె రాధ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా కొయ్య కన్నమ్మ, దండే ప్రియాంక, కార్యదర్శులుగా వెంపసింగమ్మ, సత్తి సాయిదుర్గ, కాసగాని మల్లేశ్వరి, కస్సే కుమారి, మంచాల కృపావతిలను నియమించారు. సంయుక్త కార్యదర్శులుగా తాడేపల్లి విజయలక్ష్మి, సకినాల మణి, కారింకి నాగమణి, కొనకళ్ల గంగ మహాలక్ష్మి, చిగురుపాటి పార్వతి, ఉప్పు రాజ్యలక్ష్మి, మేకా విజయ గీతాంజలి, తాడేపల్లి సుజాత, బాలం నాగలక్ష్మి, బొట్టా అనంత లక్ష్మి, ములకాల రత్నాజీ, గుమ్మల రాయేలు, మెడంకల నాగమణి, గండుబోయిన వెంకటలక్ష్మి, తానింకి బలుసులమ్మ, మండల తులసీలను ఎంపిక చేశారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్: మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడిగా కర్నాటీ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా వస్కా డేవిడ్‌రాజు, పి.ఆనందబాబులను నియమించారు. కార్యదర్శులుగా తానింకి ఇస్రాయెల్, కె.శామ్యూల్‌రాజు, వై.రాజ్‌పాల్, టి.డేవిడ్‌రాజు, జి.ఎలీషా లు నియమితులయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా జే.దేవదానం, సీహెచ్.డానియేల్, బి.లాజరు, ఎం.ఆశీర్వాదం, కె.బెన్నీపాల్, కె.ప్రసన్నరాజు, కె.డేవిడ్‌పాల్, టి.దేవదాసులను నియమించారు.

మైనార్టీ సెల్ విభాగం... మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ సుభానీ సాహెబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ అబ్బుసాహెబ్, షేక్ జానీలను నియమించారు. కార్యదర్శులుగా షేక్ లాల్ సాహెబ్, షేక్ ఆలీసాహెబ్, షేక్ పెరూసాహెబ్, షేక్ నూర్ సాహెబ్, షేక్ నాగులు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా షేక్ బాజీ, షేక్ మొగల్‌సాహెబ్, షేక్ పెదనాగు, షేక్ నాగూర్, షేక్ నాగూర్ మీరా, షేక్ సత్తార్ సాహెబ్, షేక్ రహీం, షేక్ మస్తాన్, షేక్ ఇబ్రహీం, షేక్ షాజహాన్, షేక్ ఇజ్రాయెల్, షేక్ బులి మీరాసాహెబ్, షేక్ హిమాంబాషా సాహెబ్, షేక్ మొగల్ బుడేసాహెబ్, షేక్ మొఘల్ పాపా హిమాం సాహెబ్‌లను నియమించారు.

రూరల్ యూత్ వింగ్ విభాగం: గూడెం రూరల్ యూత్ విభాగం అధ్యక్షుడిగా ములగాల రాంబాబు, ఉపాధ్యక్షుడిగా పాతపాటి రాఘవేంద్రరావు, దారపురెడ్డి శ్రీనివాసరావులు ఎంపిక చేశారు. కార్యదర్శులుగా ఉసుమర్తి బాలు, పసుమర్తి సుధాకర్, వడ్లమూడి సత్యనారాయణ, బుర్ల రవి, కళ్లేపల్లి లక్ష్మీపతిరాజు, మరపట్ల రాజు, వెంపలి శేషారావు,బడుగు రాజు, కొప్పిశెట్టి శివ, దేవతల శివాజీ, పుట్టా భార్గవసతీష్, దున్నా పీటర్, కట్టా శ్రీరామరాజు, రెడ్డి కృష్ణారెడ్డి, మెంటే చినబాబు, ఊబా వెంకటేశ్వరరావు, మార్లపూడి వికాస్, గంధం రమేష్, పానుకుమాటి ప్రవీణ్, మరిడి నాగసత్యనారాయణ, ఉలుసు శ్రీనివాసు, పరిమి శ్రీనివాసు, దిరిసిపాముల అంకాలు, వట్టూరి చిన నర్సింహమూర్తిలను నియమించారు.

పెంటపాడు మండల కమిటీలు

బీసీ సెల్ కమిటీ విభాగం: మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా బర్ల జయరాంబాబు, ఉపాధ్యక్షుడిగా సాలుమూరి ప్రకాష్, కొట రాంబాబు, జనరల్ సెక్రటరీలుగా పెనుకుదురు రాందాసు, రాంబరికెల పెదశ్రీను, నంగిరెడ్డి రామకృష్ణ, తామరాడ నాగరాజులు ఎంపికయ్యారు. సెక్రటరీలుగా దాసరి సత్యనారాయణ, అంజూరు సత్యనారాయణ, గోర్తిపాటి సత్తియ్య, కోటిపల్లి గోవర్ధన్ , తాడిశెట్టి వెంకటేశ్వరరావు, గున్నూరి గంగరాజు, బొర్రా సత్యనారాయణ,కూటికుప్పల నర్సారావులు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా కట్టుంగ రామశ్రీను, గురుజు వెంకన్న, గేదల వెంకన్న, చల్లా కుమారస్వామి, మూరెళ్ల వెంకట్రావు, మజ్జి సుబ్బారావు, సాలుమూరి సూర్యప్రకాష్, కలిశెట్టి రామేశ్వరుడులు ఎంపికయ్యారు.

ఎస్సీ సెల్ కమిటీ : మండల అధ్యక్షుడిగా తాడేపల్లి ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా సుంకర ప్రియబాబు, డెక్కపాటి వెంకటరమణ, జనరల్ సెక్రటరీలుగా మండా గణేష్, నేలపూడి మేబేలు, కొమ్మల రత్నంరాజు, మార్లపూడి రాములు నియమితులయ్యారు. కార్యదర్శులుగా మచ్చా ప్రభాకర్, చాలక నాగరాజు, కొలకుల రమేష్, వసంత్ నాగేంద్రకుమార్, కొల్లి రమేష్, బల్లాపు చిత్ర సేనుడు, కలిదాసి రాము, కండవల్లి నవీన్‌లు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా పాలేటి రమేష్, కొడమంచిలి ప్రమోద్ కుమార్, అద్దంకి లక్ష్మయ్య, గండేటి రమేష్, జాలపర్తి నాగేశ్వరరావు, వేడంగి బుజ్జి, యాతం శ్రీను, బట్టు ప్రేమ్ లను నియమించారు.

మహిళావిభాగం : మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా బావన ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా పావరి రాణి, నల్లబమిల్లి వెంకటలక్ష్మిలు ఎంపికయ్యారు. జనరల్ సెక్రటరీలుగా సిర్రా లావణ్య, రాజనాల ప్రసన్న, నిమ్మల నాగవెంకటలక్ష్మి, నెల్లి శ్రీదేవిలు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా అడ్డగర్ల చిన మహాలక్ష్మి, బెల్లపుకొండ ధనలక్ష్మి, దాకే ప్రియాంక, తానింకి సీతామహాలక్ష్మిచ, జామి కోటేశ్వరి,పెనుమాల పుష్పకుమారి, తాడేపల్లి విజయ, మావుడూరి మంగ, మేడపాటి అరుణలు , సంయుక్త కార్యదర్శులుగా మాదాసు పద్మావతి, దాసరి ప్రవీణ్,తానుకొండ బేబీ, నాయుడు లక్ష్మి, మద్దుకూరి సుబ్బలక్ష్మి, గుడెపు దేవీమీనా, మెజ్జు విజయదుర్గాదేవిలను నియమించారు.

యూత్ వింగ్ కమిటీ విభాగం: మండల యూత్ విభాగం అధ్యక్షుడిగా కొవ్వూరి విజయభాస్కరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వింజమూరి శ్రీనివాసు, గోకా వెంకటేశ్వరరావులు ఎంపికయ్యారు. జనరల్ సెక్రటరీలుగా వసంతాడ జోగేంద్రకుమార్, కర్రి వరహాలరెడ్డి, మారిశెట్టి ధన తాతాజీ, దాసి బాబులు ఎంపికయ్యారు. కార్యదర్శులుగా కూకుల సురేష్, తోట నిరీక్షణరావు, ఉసిరిమట్టి పాండు, కొలనువాడ అన్నవరంరాజు, సంకురాత్రి సత్యనారాయణ, మిరియాల శేషు, కర్ర పృథ్వీకుమార్‌రెడ్డి, చామిడిగంటి శ్యామ్ కుమార్‌లను నియమించారు. సంయుక్త కార్యదర్శులుగా ఆకుల ప్రసాద్, యడవల్లి నాగవెంకటేశ్వరరావు, కొల్లి డానియేల్, నిల్లా గాంధీ, కట్టా శ్రీనివాసు, గొర్రెల వెంకటేశ్వరరావు, ముదునూరి సీతారామరాజు, కాసారపు శ్రీనులను నియమించారు.

సత్యసాయి సేవా సంస్థ సేవలను విస్తృతం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కె.రవీంద్ర ప్రసాద్

తాడేపల్లిగూడెం (టీఓసీ): సత్యసాయి సేవా సంస్థ సేవలను విస్తృతం చేస్తామని సంస్థ జిల్లా అధ్యక్షుడు కె.రవీంద్ర ప్రసాద్ అన్నారు. సత్యసాయి ఉచిత నిత్యాన్న సేవా పథకం 6వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో జరిగిన సేవా కార్యక్రమానికి రవీంద్ర ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ప్రతి రోజు ఒక పూట ఆస్పత్రిలో రోగులు వద్దకు వచ్చే అటెండర్లుకు ఉచిత భోజనం కల్పిస్తున్నట్లు, రానున్న రోజుల్లో రెండో పూట సాయంత్రం కూడా ఉచిత భోజనం అందించేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. వార్షికోత్సవం సందర్భంగా అందరికి అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సూర్యనారాయణ, సత్యసాయి ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ప్రవా శ్రీనివాస్, కార్యదర్శి ఆకుల నవీన్ బాబా, కోశాధికారి సంగీత విజయ సాయి, తోట రాధికారాణి, ఆకుల వెంకటేశ్వరరావు, గ్రంధి సాయి, అనిల్, రాము, త్రినాధరావు, పండు, వెజ్జు ప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.